# ఆద్యంతాలు

రచయిత:
అరుణ్ కుమార్

భాస్కరంలో మానవత్వం లేదని కొంత మందవానేరు. రాతిబొమ్మని మరికొంత మందనేవారు. ఇంకా అనేక విధాలుగా లోకం ఆడిపోసుకునేది. ఎక్కువగా మిత్రులు ప్రత్యక్షంలోను, పరోక్షంలోనూ కూడా గేలిచేసేవారు. వీటిని లెక్కచెయ్యకుండానే కాలప్రవాహాన్ని ఈదుకొస్తున్నాడు భాస్కరం. అతని రూపం, గానం చాలా స్త్రీహృదయాన్ని కలిచేసాయి. అతను కృష్ణుడు తాము గోపికలూ అయితే బావుండు ననుకునేవారు. ఆఖరికి అతని పరిచయమైన చాలనుకునేవారు కొంతమంది. అతన్నితప్ప మరొకణ్ణి పెళ్ళిచేసుకోమని కొందరమ్మాయిలు ఘోరప్రతిజ్ఞలు చేసారు దాంతో వాళ్ళ తల్లిదండ్రులకు విషమ సమస్యగా మారింది. అందరూ అతన్నే పెళ్లాడుతామంటే అతనుమాత్రం...

ఆదీకాక అమ్మాయిలతో మాట్లాట్టం అంటేనే అతనికిభయం. ఎదురుగుండా ఎవరైనా మాట్లాడాలనివస్తే ముక్తసరిగా జవాబు చెప్పి తప్పించుకునేవాడు. లోకజ్ఞానం తెలుసు. యెన్నో ప్రేమగాథలు చదివాడు. ప్రణయజీవుల మధుర జీవితాన్నిచూసేడు. యెక్కువగా అతని హృదయాన్నాకర్షించలేక పోయాయి. యెందుకో అతని హృదయం ప్రేమకోసం తహతహ పడటంలేదు...ఎందుకు పడుతుంది? అతని జీవితానుభవంలో ప్రేమగాయం వొకటి తగిలింది. ఆ గాయం ఇంతవరకు మానలేదు. ఇంకా అప్పుడప్పుడు బాధపడుతూనేవుంది. ఆబాధలోనే హృదయం శిలగామారిపోయింది. ఈనాడు అతను ఊఁఅంటే ఎన్నో స్త్రీ హృదయాలు అతని పాదాలమీద వాలుతాయి కాని అనడు. అతని మూగబాధ ఆంతరంగిక మిత్రుడు మూర్తికి మాత్రం తెలుసు. అతనొకడే భాస్కరం హృదయాన్ని అర్థం చేసుకోగలిగేడు...కాలం పరిగెడుతోంది.

* * *

ఒకనాడు వెన్నెలరాత్రి మూర్తీ భాస్కరాలు లోకాన్ని గురించి చర్చిస్తున్నారు. ఆ సందర్భంలో మూర్తి భాస్కరాన్ని జీవిత విశేషాలు చెప్పమని బలవంతంచేసాడు. కాని గాయం రేగుతుందని తెలుసు. అయినా వినితీరాల్సిందే. ఇష్టం లేకపోయినా మూర్తి బాధపడతాడని తన హృదయాఘాతానికి కారణం చెప్ప మొదపెట్టాడు భాస్కరం.

మూర్తీ! నాచదువుకునే రోజుల్లో ప్రేమకోసం తహతహలాడాను. ప్రేమగీతులు పాడేను. వలపెరుంగక "బ్రతికికులికి మురిసేకంటె, వలచి విఫలమ్మొంది విలపింపమేలురా" అనే బసవరాజుగేయాన్ని ఎక్కువగా పాడుతుండేవాణ్ణి. కనపడిన అమ్మాయినల్లా ప్రేమతో చూసేవాణ్ణి. కొన్నిచోట్ల చీవాట్లుకూడా తినేవాణ్ణి. అయినాసరే వుత్సాహంతో ముందుకురికేవాణ్ణి. కాని నాలోనాకే అప్పుడప్పుడు ఏడుపొచ్చేది. నిరుత్సాహం తాండవించేది. నిరాశ

ఎదురొచ్చేది. నేను మానవుణ్ణే అయితేమాత్రం నన్నుచూసి ప్రకృతి నవ్వేది. ఆఖరికి ఒకటి తెలుసుకోగలిగేను. ప్రేమించకలనుగాని, ప్రేమింపచేసే శక్తి నాలో లేదని...అవునాది హృదయం. పూరాగా నమ్మకం కుదిరింది. విసిగిపోయాను. స్త్రీ హృదయం తెలుసుకోటం చాలాకష్టం. అమృతానికీ హాలాహలానికీస్థానం వుంటుంది. ఎలాగయితేనేం ప్రేమదేవతదొరికింది. ఈ భక్తుడికి దర్శనం ఇచ్చింది. నరాలుపొంగేయి. మానవత్వం నాలో వుందని లోకానికీ సారి ని పించొచ్చు అనుకున్న అదే మొదటి సోపానం. నాప్రణయ నాటకానికి ఆరంభం. "ఆవో ప్రేమకీ జ్యోతి జలా యే" అని పాడుతూ, అనుగుణంగా సైకిలుబెల్‌తో తాళం వేస్తూసాగిలుకుపోయేవాణ్ణి విజయగర్వంతో. తరచుగా మేంయిద్దరం కలుసుకుని మాటాడుకునే వాళ్ళం. రంగాలు రసాభాసు లేకుండా చక్కగానే నడిచేవి. కాని నిరుత్సాహం తొంగి చూస్తూండేదినాలో.

ఇలా కొన్నాళ్లు గడిచింది. ఓరోజు సాయంత్రం బీచ్ ఒడ్డున యిద్దరం కలుసుకున్నాం. ఆకబుర్లు యీకబుర్లు చెప్పుకూంటూండగానే అందరూ వెళ్ళిపోయారు. ఈనాడు లాగే చంద్రుడు నిర్మలంగాప్రకాశిస్తున్నాడు. ఆమెలో ఆనాడు కొత్త అందాన్ని చూడగలిగేను. నాలోనాకే వెర్రెత్తిపోయింది. నీటి కెరటాల్లో చంద్రుడు రూపాంతారాలతో నా ముఖంకేసి చూస్తున్నాడు. ఏదో వుద్రేకం వుత్సాహ పరచింది. నరాలుపట్లుతప్పేయి. ఆమెను నా బాహువుల్లోయిరికించికొని, అధరాలను అందుకొనే ప్రయత్నంలోవున్నా. నాచెంప ఫెటిల్లుమని పేలింది. కళ్లు చీకట్లుకమ్మాయి. అమ్మా! అనకలిగేను. చంద్రుడు మబ్బుల్లోకి తప్పుకున్నాడు కాసేపటికి కళ్లుతెరచేను ఎవరూ లేరు. ప్రేమోపహారం అందుకున్నా...అదే ప్రణయ నాటకాంతం. దాంతో తెరపడింది భరతవాక్యం పాడాను. "మొహబ్బత్ మేంభీ ధోఖాహై" అంటూ. ఇప్పుడూ అదేపాడుకుంటున్నాను. అప్పటినుంచి నాహృదయంలోంచి ఆరెండక్షరాలూ (ప్రేమ) చెరిగిపోయాయి...కథముగించాడు భాస్కరం. కథఎప్పుడు ముగిసిందో తెలియదు మూర్తికి. వినీలాకాశంలో చంద్రుణ్ణిచూస్తూ ఆపాటేపాడుకుంటూ మూర్తి ననుసరించాడు భాస్కరం.


మీరు చాలరోజులు వెదకిన పుస్తక మిదియే !

కొక్కోకము

స్త్రీ పురుష రహస్యములు 24 చిత్రపటములతో 120 పేజీలుగల పెద్ద పుస్తకము. ధర రు. 1-8-0. పోస్టుఖర్చు రు. 0-6-0. ఇందులో స్త్రీ పురుష శృంగార రహస్యములు గలవు. ముందుగా డబ్బు రు. 1-14-0 మణి ఆర్డర్ చేయవలెను. వి. పి. లేదు.

జైహింద్ బుక్ డిపో,
అరుణాచల మొదలి వీధి,
18, బీటు, మద్రాసు.